
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 22 మార్చ్ 2024

# ఏప్రిల్ మే మాసాల్లో... వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి.
- తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి.
- త్రాగునీటి సమస్యల పరిష్కారంకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రానున్న ఏప్రిల్ మే నెలలలో జిల్లాలు తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్లో అర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖలల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భూగర్భ జలాల అడుగుంచడం వల్ల రానున్న ఏప్రిల్ మే నెలలో జిల్లాలో తాగునీటి పరిస్థితి నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పట్టణాలలో ఏర్పడే తాగునీటి సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . 08455 276155 ఈ నెంబర్కు ఫోన్ చేస్తే వీలైనంత త్వరగా తాగునీటి సమస్య పరిష్కరించబడినట్లు తెలిపారు.

వివరాలు 2లో

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

- ప్రశాంతమైన ఎన్నికల నిర్వాహనే లక్ష్యంగా పగడ్బందీగా చర్యలు
- నూతన పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలి.



వివరాలు 5లో

ప్రజలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా...

# వైద్యాధికారులు పనిచేయాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం కుల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సిబ్బంది విధి నిర్వహణను, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ తగిలి ప్రజలు ఆసుపత్రికి వచ్చిన పక్షంలో తక్షణ వైద్య సేవ నిమిత్తం చర్యలు తీసుకోవాలని,

వివరాలు 2లో

# మున్సిపల్ చైర్మన్‌గా

## మామిండ్ల జ్యోతి కృష్ణ ఎన్నిక

తూప్రాన్ మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి భర్తీ





వివరాలు 5లో

# హైనా దాడి

## గొర్రెలు మృత్యువాత



వివరాలు 2లో

పెద్దమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న....

# జనగామ ఎమ్మెల్యే



వివరాలు 8లో

# ఏప్రిల్ మే మాసాల్లో... వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం

- ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి.
- తాగునీటి సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి.
- త్రాగినీటి సమస్యల పరిష్కారం కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

మొదటిపేజీ తరువాయి...






ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం ఏర్పాటుతో పాటు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేయాలి అన్నారు. వడదెబ్బ తాగితే ఫస్ట్ ఎయిడ్ చేసి పీహెచ్సీ ఆసుపత్రికి తరలించాలి అని సూచించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేయాలనీ డి ఆర్ డి ఓ కు ఆదేశించారు.వృద్ధులు ,పిల్లలు ఎండలు ఎక్కువగా ఉన్నందున పగటి సమయాలలో బయటకు రావద్దన్నారు. వేసవి ముగిసే వరకు వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్న సమయంలో ఎవరు బయటకు రావద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడు ఉల్లంఘనలకు పాల్పడకుండా, ప్రజల కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. బస్టాప్ లలో సన్ షెడ్ , టీన్ షెడ్ వంటివి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికలు కోడు ఉల్లంఘనలకు పాల్పడకుండా, ప్రజల కొరకు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలన్నారు.గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కి, ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు వేసవికాలంలో మూగజీవాలకు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. హరితహారం లు నాట్ మొక్కలకు షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలు అడవులలో చెట్లను నరికి నిప్పు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఐకెపి , పిఎసిఎస్ ల ద్వారా ఏర్పాటుచేసే ధా న్యం కొనుగోలు కేంద్రాలు లో పనిచేసే కూలీలకు టెంటు, త్రాగునీరు సౌకర్యాలు కల్పించాలన్నారు. అడవులలో చెట్లను నరికి నిప్పు పెట్టేటువంటివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (ఎల్బి ) ఎస్సీ మిషన్ భగీరథ్ రఘువీర్ , జడ్పీ సీఈఓ జానకీరెడ్డి , డి ఆర్ డి ఓ జ్యోతి , డి పి ఓ సాయిబాబా . మిషన్ భగీరథ్ అధికారులు , మునిసిపల్ కమీషనర్లు , ఏం పి ఓ లు తదితలు పాల్గొన్నారు.

# హైనా దాడిలో గొర్రెలు మృత్యువాత



మద్దూరు/మేజర్ న్యూస్ : హైనా దాడిలో 18 గొర్రెలు మృత్యువాత, ఆరు గొర్రెలు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని లద్నూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన గెల్ల కొమురయ్యకు, చెందిన గొర్రెల మందపై బుధవారం రాత్రి హైనా దాడి చేయడంతో 18 గొర్రెలు మృతి చెందగా, ఆరు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయని గ్రామస్తులు తెలిపారు. ఘటన స్థలానికి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వై రాయుడు, మద్దూరు పశువైద్యాధికారి హరికృష్ణ, లు మృత్యువాత పడ్డ గొర్రెలను పరిశీలించి హైనా దాడి చేసినట్లు వారు తెలిపారు. హైనా దాడిలో గొర్రెలను కోల్పోయిన గొర్రెల కాపరి గెల్ల కొమురయ్య కుటుంబాన్ని గ్రామ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డిలు పరమార్శించి బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# ఏడవ అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం గురించి ప్రతిజ్ఞ చేయించారు, ప్రతి మహిళలు ఆడపిల్ల విముక్తి చేస్తూ ప్రతి మహిళలను ఆరోగ్యవంతులను చేస్తానని పోషిక అభియాన్ ఆహారం ప్రతి ఇంటికి పరిశుభ్రంగా ఉండేటట్లు అందిస్తానని పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు, గర్భిణీలకు బలమైన ఆహార పదార్థాలు మంచినీళ్ల పో కార్యక్రమంలో గర్భిణీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పోషణ్ అభియాన్ దేశవ్యాప్తంగా జన చైతన్యంగా మారుస్తానని అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రతిజ్ఞ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ, హేమ భార్గవి, అంగన్వాడి ఏడవ అంగన్వాడి టీచర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా...

# వైద్యాధికారులు పనిచేయాలి

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మొదటిపేజీ తరువాయి...

ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చికిత్సలు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, చెప్పారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని ఏ.ఎన్.ఎం లు వారి ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను



ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పని చేసే కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

## భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో భూపతిరెడ్డికి తగిన ప్రాధాన్యత కల్పిస్తాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే కార్యకర్తలకు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరవున గుర్తింపు లభిస్తుందని, ఎల్లవేళలా వారికి పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి పార్టీ కోసం నర్సారెడ్డి భూపతి రెడ్డి చేసిన కృషిని వివరిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో భూపతిరెడ్డికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని నిర్ణయించినా వారిని అధిక మెజారిటీతో గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంట్ లోని ముఖ్య నాయకులకు పిలువునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.



# ట్రేడింగ్ మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వివిధ బ్యాంకుల ఖాతాలను మోసగాళ్ళకు అందించి,ట్రేడింగ్ మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిందితులు తమనం సురేంద్ర,దామచర్ల నరేష్‌బాబు ఇద్దరుకల్సి ట్రేడింగ్ వ్యాపారాన్ని ప్రారంభించి, దేశంలోని పలు ప్రాంతాల్లో టెలిగ్రామ్ యాప్ ద్వారా సరఫరా చేసిన ఖాతాల డబ్బుల్లో లక్ష రూపాయల లావాదేవీలకుగాను రూ. 1500లు కమీషన్ పద్ధతిలో డబ్బులను మధ్యవర్తులకు నిందితులు అందించి,ఈ భారీ ట్రేడింగ్ మోసానికి పాల్పడ్డారు. టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ,ఫెస్‌బుక్‌వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో పరిచయం చేయబడి,గుర్తు తెలియని వ్యక్తులు, ప్రత్యేకంగా టాస్క్ బేస్డ్ ఇన్వేవెస్ట్‌మెంట్ సంస్థలో డబ్బులు పెట్టుబడి పెడితే అధిక లాభాలను పొందవచ్చంటూ అమాయకుల్లో లేనిపోని ఆశలు పెట్టించి, కేవలం మూడు నెలల్లో ఈ ఇద్దరు నిందితులు ఏకంగా రూ.5 కోట్ల మేరకు వ్యాపార లావాదేవీలు కొనసాగించినట్లు పోలీసుల ధర్యాప్తులో తేలింది. ఎన్.సి.ఆర్.పి. డేటా ప్రకారం వీరిద్దరిమీద దేశంలోని పలు ప్రాంతాల్లో 83 కేసులను నమోదు అయినట్లు,మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ సంస్థ చేతిలో మోసపోయిన బాధితులు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు ఆశ్రయించగా,క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి ట్రేడింగ్ మోసానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ దాడి కేసును ఏ.సి.పి. జి. శివ మారుతి పర్యవేక్షణలో ,ఇన్‌స్పెక్టర్ మట్టం రాజు ఆధ్వర్యంలో ఎస్.ఐ. శ్రీకాంత్ గౌడ్, ఏ. ఉమా,ఏ. ఎస్.ఐ. కె. రాజ్‌కుమార్,కానిస్టేబుల్ సి.హెచ్. సునీల్‌కుమార్,బి. నరేష్‌గౌడ్,సుదర్శన్,పి. ఆశోక్‌కుమార్, పి. సాయినాథ్, డి. మీనాలు ఉన్నారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలాలపై మాట తప్ప

- ఏకాభిప్రాయంతో రండి- ఇంటి స్థలాలు పొందండి
- రాజధానిలో, జిల్లాలలోని పాత్రికేయులు అందరికీ స్థలాలు
- జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ మరియు జవహర్లాల్ నెహ్రూ సొసైటీ అంశాల ప్రస్థావన
- తమ సొసైటీ కి కూడా స్థలాలు ఇవ్వాలని లేఖ సమర్పించిన మామిడి సోమయ్య బృందం
- సానుకూలంగా స్పందించిన మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :రాష్ట్రంలో పాత్రికేయులకు త్వరలో ఇంటి స్థలాల ప్రక్రియను ప్రారంభిస్తామని రాష్ట్ర రెవెన్యూ , సమాచార , పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన హైదరాబాదులో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తో పాటు జిల్లాలలో కూడా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు. జవహర్లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ తోపాటు జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి ఇంటి స్థలాలు ఇవ్వాల్సి ఉందని ఆయన చెప్పారు. వివాదరహితమైన అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. సొసైటీలలో మెంబర్షిప్ ఉన్నప్పటికీ, లేనప్పటికీ కమిటీ కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతుందని, అప్పుడు తమ ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఎప్పుడైనా జర్నలిస్టుల పక్షపాతిగా తాము వ్యవహరిస్తామని కూడా ఆయన చెప్పారు. అసలు ఇంటి స్థలాలు ఏ విధంగా ఇవ్వాలి అనేది జర్నలిస్టులే కూర్చొని ఒక నిర్ణయానికి రావాలని ఆయన హితవు పలికారు.జవహర్లాల్ నెహ్రూ సొసైటీ కోర్టు వివాదం సమసి పోయిందని తనకు సమాచారం ఉందని చెప్పారు. త్వరలోనే ఆ దిశగా దృాష్టి సారిస్తామని కూడా స్పష్టం చేశారు .సుమారు 9 ఎకరాల ఖాళీ స్థలం ఉందని, దానిని వెయిటింగ్ లిస్టులో ఉన్న జర్నలిస్టులకు కేటాయించాలని ది జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నాయకులు వుప్పు వీరాంజనేయులు , గోపరాజు కోరారు. ఆ సొసైటీ కి సంబంధించిన వూర్వపరాలను గోపరాజు మంత్రి దృాష్టికి తెచ్చారు. వివాద రహితంగా ఉన్న 9 ఎకరాల స్థలాన్ని తమ సొసైటీ కేటాయించాలని కోరారు.గతంలో జరిగిన తప్పిదాలు వునరావృా ఎతం కాకూడదని వీరాంజనేయులు మంత్రి దృా ష్టికి తెచ్చారు. ప్రభుత్వం తరవున నిర్ణయాలు తీసుకోవడంలో పొరపాట్లు జరిగితే దాని ప్రభావం పాత్రికేయుల భవిష్యత్తుపై ఉంటుందని ఆయన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృాష్టికి తేవడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపులో పారదర్శకంగా వ్యవహరిస్తామని అన్నారు. హైదరాబాదులో హౌసింగ్ సొసైటీలు ఉన్నప్పటికీ జిల్లాలలో తాము వెళ్ళినప్పుడల్లా స్థానిక విలేకరులు తమను నిలదీసే పరిస్థితి ఉందని కూడా ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇంటి స్థలాల విషయాన్ని పరిష్కరించే విషయంలో



త్వరలోనే చొరవ తీసుకోవాల్సిందిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మంత్రి కోరారు .ప్రభుత్వం తరవున స్థలాలను కేటాయించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని ,ఏకాభిప్రాయంతో పాత్రికేయులు ఇంటి స్థలాలకు సంబంధించి తమ వద్దకు ప్రతిపాదనలతో రావాలని చెప్పారు. ఇంటి స్థలాల విషయానికి త్వరలోనే ముగింపు పలకాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ తరవున తమ సొసైటీకి ఇంటి స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య, రామచంద్రరావు, బసవవున్నయ్య తదితరులు కోరారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సిపిఆర్ఓ అయోధ్య రెడ్డి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంగీత నాటక అకాడమీ చైర్మన్ వుంజాల అలేఖ్యను అభినందించిన బీసీ నేతలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మున్నూరు కావు ముద్దుబిడ్డ డాక్టర్ వుంజాల వినయ్ సతీమణి, మాజీ గవర్నర్ వుంజాల శివశంకర్ గారి కోడలు, వుంజాల అలేఖ్య సంగీత నాటక అకాడమీ చైర్మన్ గా నియమితులయ్యారు, ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వూల బొకేలు అందించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృా ఎష్ణ, అవినాష్, శ్రీకాంత్, బాబు టింకు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ వుంజాల అలేఖ్య అక్క మీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మీరు కోరుకున్నవన్నీ ఆ భగవంతుడు నెరవేర్చాలని శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## ఎంఎన్‌జె ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహాతోకల్సి సందర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర,నాంపల్లి నియోజకవర్గం బి.జె.పి. నేతలు,ఆసుపత్రి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవాని కాలనీ శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేష్-శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భవానికాలనీలోగల శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి ఆధ్వర్యంలో షిర్డీసాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ ,శ్రీనివాస్ అనే భక్తులు స్వామివారికి అభిషేకం,కాకడా హారతి,మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు ప్రత్యేకంగా అన్నదన కార్యక్రమం జరిగింది.

# ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

**-వాలువాయి ఉషా కిరణ్ ను ఏకలవ్య ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలి**

**-సిద్దిపేట జిల్లా ఎన్ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కెమ్మసారం శ్రీనివాస్**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయమని సిద్దిపేట జిల్లా ఎన్ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కెమ్మసారం శ్రీనివాస్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అర్బన్ ప్రెస్ మీడియా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎరుకల జాతిని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి మండలి లో మంత్రివర్గానికి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎరుకల జాతి అభివృద్ధికి కొన్ని సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేస్తున్న విద్యావేత్త, మృదుస్వభావి, సేవాతత్పరుడు అయినా ఎన్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వాలువాయి ఉషా కిరణ్ ను ఏకలవ్య ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించి ఎరుకల జాతీ అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ రాష్ట ప్రధాన కార్యదర్శి దేవరాయ ఎల్లం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మ అశోక్, బండి యాదగిరి, బండి నర్సింలు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కెమ్మసారం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

మునిపల్లి : మండలంలోని మన్?సాన్?పల్లి గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నాడు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా అమ్మవారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనము, గోవుపూజ, సర్వదేవత అవాహిత పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యం, మంగళనీరాజనం, తీర్థప్రసాద వితరణ, బోనాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే 21న (గురువారం) నాడు సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనము, గోవుపూజ, సర్వదేవత ఆవాహిత పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యం, మంగళనీరాజనం, తీర్థప్రసాద వితరణ, అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలుఉంటాయని తెలిపారు. నేడు మంత్రి రాక మండలంలోని మన్?సాన్?పల్లి గ్రామ శివారులో గల రెండు రోజులు గా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా శుక్రవారం నాడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని ఆలయ నిర్వాహకుడు , కాంగ్రెస్? నాయకుడు నర్సింహ్మ గౌడ్? తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని అయన కోరారు.

# కుష్టు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే



జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం పురపాలక సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు కుష్టు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే చేపట్టారు. గురువారం బొల్లారం పురపాలక సంఘం, జిన్నారం, పెద్దమ్మ గూడెం, నర్రిగూడెం గ్రామాలలో ఆశా వర్కర్లు నాగమణి, బొల్లారం పురపాలక సంఘంలో స్టాఫ్ నర్స్ చంద్రకళ ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేలో ఓ మహిళకు కుష్టు లక్షణాలు ఉన్నట్లు గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సర్వే ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమైందని 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

# వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూసుకోవాలి





రేగోడు సూర్య -మేజర్ న్యూస్: వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఎంపీడీవో సీతారావమ్మ ప్రత్యేక అధికారులు, అర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ లను ఆదేశించారు. గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సరోజన సాయిలు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ శ్వేత మాట్లాడుతూ వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి సూచించారు. శరీరంపై స్పర్శ తెలియని తెల్ల మచ్చలు ఏర్పడితే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని, అలాగే వదిలేస్తే కుష్టు వ్యాధి గా మారే అవకాశం ఉంటుందని డాక్టర్ తెలిపారు. అదేవిధంగా పలు అంశాలపై సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినీల వీరప్ప, ఎంపిటీసిలు నర్సింలు, నాగిరెడ్డి, సంగీత, ఏవో జావీద్, ఏపీవో జగన్ మోహన్ సింగ్, విద్యుత్ ఏఈ యాసిన్, ఆర్ఐ ఫెరోజ్, ఎంఐఎస్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన అయ్యప్ప భక్తులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ పునః ప్రతిష్టాపన వేడుకలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను దేవాలయ కమిటీ సభ్యులు గురువారం కలిశారు. ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాపన వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, కోశాధికారి సాగర్, కార్యనిర్వాహక కార్యదర్శి అరుణ్ సభ్యులు ప్రసాద్ వీర్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూట్ల సూర్య ప్రకాష్ ను,కార్యవర్గ సభ్యులను గురువారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్,కాంగ్రెస్ నాయకులు రాజు మహేందర్, ఐలేని మహేందర్ రెడ్డి,ఇస్కిల్లా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లిలో పోషణ పక్వాడ ప్రోగ్రామ్




మునిపల్లి : పోషణ్ పక్వాడా వారోత్సవాల్లో భాగంగా భాగంగా గురువారంనాడు మండల కేంద్రమైన మునిపల్లి రైతు వేదికలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ హరినందన్ రావు, సీడీపీఓ రేణుక పటీట్ హాజరయ్యారు. ఈసందర్భంగా గర్భిణీ శ్రీమంతం, కిశోర బాలికలకు అన్నప్రసన్న తదితర కార్యక్రమాలు చేశారు. అనంతరం గర్భిణీలు, కిశోర బాలికలు, బాలింతలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై వారు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిరుధాన్యాలలో క్యాల్షియం, ఐరన్, ఫైబర్ తదితర పోషకాలు ఉంటాయని వాటి వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్ వైజర్లు శైలజ, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పాగా మహిళకు దక్కిన చైర్మన్ పదవి

## తూప్రాన్ మున్సిపల్ నూతన చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ




తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పదవి మహిళకు దక్కింది. మున్సిపల్ చైర్మన్ పదవిని అధిష్టించింది. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేసిన కృషి, వ్యూహాలు ఫలించి కేసీఆర్ ఇలాఖాలో ఉన్న తూప్రాన్ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది..ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం గురువారం ప్రిసైడింగ్ అధికారి, స్థానిక ఆర్డీవో జయచంద్ర రెడ్డి నిర్వహించిన ఎన్నికలలో మున్సిపల్ కొత్త ఛైర్పర్సన్ గా 4 వార్డు కౌన్సిలర్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఎన్నికైంది. టీచర్స్ ఎమ్మెల్సీ రాఘోత్తం రెడ్డితో సహా 11 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాగా 7వ వార్డు కౌన్సిలర్ జున్న భగవాన్ రెడ్డి చైర్మన్ పదవికి సీల్డు కవరులో ఉన్న జ్యోతి పేరును ప్రతిపాదించారు.దానికి 16వ వార్డు కౌన్సిలర్ కొడిపాక నారాయణ గుప్త ఆమోదం తెలిపారు. రెండవ ప్రతిపాదన రాకపోవడంతో మామిండ్ల జ్యోతి కృష్ణ ను చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో జ్యోతి కృష్ణ చేత మున్సిపల్ ఛైర్పర్సన్ ప్రమాణం చేయించారు.ఈ సమయంలో మొదటి నుంచి చైర్మన్ పదవిని ఆశించిన వైస్ చైర్మన్ శ్రీనివాస్ నిరాశతో మధ్యలో నుంచే బయటకు వెళ్లిపోయారు. ఛైర్పర్సన్ గా మామిండ్ల జ్యోతి క్రిష్ణ పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హాజరై జ్యోతిని చైర్మన్ పదవిలో కూర్చోపెట్టి శాలువా కప్పి అభినందించారు.మున్సిపల్ కమిషనర్,మేనేజర్ తో సహా మున్సిపల్ సిబ్బంది కూడా కొత్త ఛైర్పర్సన్ కు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో బయట హంగామా ఏదీ జరగలేదు. చైర్మన్ పదవి కోసం 10 మంది కౌన్సిలర్ల లో ముగ్గురు సభ్యులు ప్రయత్నాలు చేయగా ప్రధానంగా వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ జ్యోతి మధ్యనే ఉండింది. ఇంచార్జి చైర్మన్ గా ఉన్న వైస్ చైర్మన్ శ్రీనివాస్ ఈ పదవికోసం చాలా ప్రయత్నాలు చేశారు. ఆయనకే చైర్మన్ పదవీ దక్కుతుందని అందరూ అనుకున్నారు.అయితే చివరి సమయంలో సీను మారిపోయింది. నర్సారెడ్డి అధ్వర్యంలో కౌన్సిలర్ల కు జరిగిన తర్జన భర్జన మధ్యన చైర్మన్ పదవికి జ్యోతి పేరును ఖరారు చేసి సీల్డు కవరును కౌన్సిలర్ భగవాన్ రెడ్డి చేతికి ఇచ్చారు. సమావేశంలో భగవాన్ రెడ్డి సీల్డ్ కవర్ ను విప్పి జ్యోతి పేరును ప్రతిపాదించారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి విద్యావంతురాలు, డిగ్రీ వరకు చదివింది.పెళ్లయిన తర్వాత తూప్రాన్ లో ఐదేళ్ళపాటు అంగన్వాడీ టీచరుగా పనిచేశారు. నాలుగేళ్ల క్రితం భర్త క్రిష్ణ ప్రోత్సాహంతో టీచరు ఉద్యోగానికి రాజీనామా చేసి మున్సిపల్ ఎన్నికలలో 4 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీచేసి గెలుపొందారు. చైర్మన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం ప్రకటించిన సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరి అనూహ్యంగా చివరి సమయంలో మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోగలిగారు. చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకొని భంగపడ్డ వైస్ చైర్మన్ శ్రీనివాస్ వర్గం ఈ పరిణామంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. వైస్ చైర్మన్ పదవికి ఎలాంటి ఎన్నిక గానీ మార్పు గానీ ఉండబోదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేయడంతో వైస్ ఛైర్మెన్ గా నందాల శ్రీనివాసే కొనసాగనున్నారు. ఈ పదవులకు ఇంకా ఎనిమిది నెలల కాల పరిమితి ఉంది. ఈ సందర్భంగా కొత్త చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ పర్గవిభే దాలు లేకుండా అందరు కౌన్సిల్లర్లను కలుపుకొని మున్సిపల్ ను అభివృద్ధి లో ముందుకు తీసుకు పోనున్నట్లు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- ప్రశాంతమైన ఎన్నికల నిర్వాహనే లక్ష్యంగా పగడ్బందీగా చర్యలు
- క్షేత్రస్థాయి పర్యటనలో ఎన్నికల విధులు నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు
- నూతన పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పాపన్నపేట మండలం డాక్యతాండ నర్సాపూర్ సంగయ్య తాండ నూతన పోలింగ్ కేంద్రాలను విధులు నిర్వహించే అధికారులతో కలిపి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనూతన పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వల్లఅత్యధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల ఓటింగ్ శాతం పెరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ గఫార్, సంబంధిత ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్‌గా మామిండ్ల జ్యోతి కృష్ణ ఎన్నిక





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తూప్రాన్ మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మార్చి 21న గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 16 వార్డు సభ్యులు ఉండగా ఎక్స్ అఫీషియో వార్డు సభ్యులు 01, మొత్తం 17 మంది సభ్యులకు గాను 11 మంది సభ్యులు గా హాజరయ్యారు.మామిండ్ల జ్యోతి కృష్ణ చైర్మన్ కావడానికి మద్దతుగా హాజరైన ప్రతి ఒక్క సభ్యులు సంపూర్ణ మద్దతు తెలపడంతో శ్రీమతి మామిండ్ల జ్యోతి కృష్ణ చైర్మన్ గా ఎంపికయ్యారు. అదేవిధంగా 13వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీనివాస్ వైస్ చైర్మన్గా ఎంపిక కాబడినారు.

# ఓటు ఆవశ్యకత,కొత్త ఓటర్ నమోదు పై అవగాహన

## పోలింగ్ శాతం లో జిల్లాను ప్రథమ స్థానంలో చేర్చాలి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ నందు నేడు స్వీప్ అధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా హాజరైన అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే లోకసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం లో జిల్లాను మొదటి స్థానం పొందేలా ప్రతి ఒక్కరు ఖచ్చితంగా ఓటు వేయాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫారం -6 నింపి లేదా ఓటర్ హెల్ప్ లైన్ అప్ ద్వారా నమోదు





చేసుకోవాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకొని ఉత్సాహంగా ఓటు వేసి జిల్లా లో మెరుగైన పోలింగ్ నమోదుకు కృషి చేసినందుకు అభినందించారు.ఈ కళాశాల లో అందరూ విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేలా ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ నీ అభినందించారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో ఎల్లయ్య , బి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ, జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో హెస్డిఆఫ్ నిధులతో నిర్మిస్తున్న వేస్తున్న సిసి రోడ్డు పనులను గురువారం పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ ఈ కార్యక్రమంలో వారి వెంట కౌన్సిలర్ లు బుడ్డోళ్ల నర్సింలు మూధ రామకృష్ణ కాలనీ వాసులు చామకురా పాండు తదితరులు పాల్గొన్నారు.




# కోట్లాది రూపాయల స్థలంలో నిబంధనలకు
# విరుద్ధంగా అధికారుల అనుమతులు


## అధికారులు, ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ





నిజాంపేట్ మేజర్ న్యూస్ : తుర్క చెరువు అక్రమాలపై, ఓపెన్ స్పేస్ ఉన్న స్థలాలకు 8విల్లాల పర్మిషన్లు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసలు వెంచర్లలో లేని ప్లాట్లకు, కన్జర్వేటివ్ జోన్లో ఉన్న వాటికి నిజాంపేట్, టౌన్ ప్లానింగ్ అధికారులు టీ ఎస్బి పాస్ ఇన్స్టెంట్ అనుమతులు ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. 2022 సెప్టెంబర్లో సరైన అనుమతులు లేవంటూ కూల్చి వేసిన ప్రాంతంలోనే మళ్లీ విల్లాస్ నిర్మాణాలు ఏ విధంగా సక్రమము ఎలా అవుతాయని ప్రశ్నించారు. బిల్డర్ల ధనదాహం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్క్ స్థలం, ఓపెన్ ప్లేస్లో వెలసిన ప్లాట్లకు అధికారులు అనుమతులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సహకారంతో అనుమతులు జారీ చేయడం, అక్రమ నిర్మాణాలు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది



రూపాయల స్థలానికి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఎలా జారీ చేశారన్నారు. జీ +1ఫ్లోర్ అనుమతులిస్తే జీ +2 నిర్మాణం ఎలా సాధ్యమైందన్నారు. గత మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారన్నారు. ఇలాంటి అక్రమాలపై భారతీయ జనతా పార్టీ, కాలనీ అసోసియేషన్ పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు శూన్యమన్నారు. స్ప్రింగ్ వ్యాలీ కాలనీ ఓపెన్ స్పేస్ కన్సర్వేటివ్ జోన్ నిషేధితల జాబితాలో ఉన్న కోట్లాది రూపాయల భూమి ఆక్రమణ అక్రమ రిజిస్ట్రేషన్, నిర్మాణాలపై పూర్తి స్థాయిల విచారణ జరిపి, అక్రమ ఎనిమిది విల్లాలను కూల్చివేసి, అధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అనుమతులను వెంటనే రద్దు చేసి, బిల్డర్ పై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిషన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ముఖేష్, కాలనీ అధ్యక్షుడు శర్మ , నరోతం రెడ్డి, రాము, మరియు కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ అనే జర్నల్ ఆవిష్కరించిన, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ వైద్య పరిజ్ఞా నాన్ని సహకారాన్ని పెంపొందించడంలో వీరి చొరవ ప్రశంశనీయమైనది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ .ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించడం లో అత్యాధునిక సదుపాయాలు కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ వారి అనుభవజ్ఞు లైన డాక్టర్స్ చేసే కృాఎషికి ఆయన అభినందిచారు. ఈ ప్రయత్నంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృాఎష్ణ మాట్లాడుతూ,వైద్యరంగంలో మెడికవర్ హాస్పిటల్స్ చేస్తున్న పురోగతికి అభినందించి తన మద్దతు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్యరంగంలో ఆవిష్కరణలు పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో ,పరిశోధకులు, కన్సల్టెంట్లు వైద్య విద్యార్థులకు తాజా పురోగతులను అందించడం ఈ యొక్క జర్నల్ ప్రధాన ఉద్దేశం.తద్వారా వైద్యం యొక్క విద్యా భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని తెలిపారు.మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ జర్నల్ను ప్రారంభించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో జరుగుతున్న ఆవిష్కరణలు, పరిశోధన లను ప్రోత్సహించడానికి తీసుకు రావడానికి ఈ ప్రీమియర్ ప్లాట్ఫారమ్ను ప్రారంభించడం.వైద్య రంగంలో తాజా పురోగతుల ను పరిశోధకులు, కన్సల్టెంట్లు వైద్య విద్యార్థుల నుండి అందరికీ అందుబాటులో ఉంచడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎం జర్నల్ డిప్యూటీ ఎడిటర్ డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ మెడికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ రెడ్డి ఎడిటర్ ఇన్ చీఫ్ ,సీనియర్ కార్డియాలజిస్ట్, ఎలెక్ట్రోఫిషియోలోజిస్ట్ డాక్టర్ కుమార్ నారాయణ్ మెడికవర్ వైద్యులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పుడమి తల్లి పచ్చదనం కోసం అడవి తల్లిని ఆరాధిద్దాం : వృక్షజీవి డా. మార్కండేయులు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅడవులే మనకు రక్షణ, అడవులే మనకు సంపద, ప్రాణ వాయువు ఇచ్చి మన ఊపిరి నిలిపే అడవులను మనం కాపాడుకోవడమే అడవులకు మనం ఇచ్చే బహుమానం అని పర్యావరణ ప్రేమికులు, వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ మార్కండేయులు గురువారం మొక్కలు నాటడంతో పాటు ఇబ్రాహింపట్నం అటవీ శాఖాధికారిని కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడడంతో పాటు వాటిని కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. ఇప్పటికే తాను వివిధ సంస్థలని మోటివేట్ చేసి 50 లక్షలకు పైగా మొక్కలను నాటించానన్నారు. తన రెండు చేతులతో



ఇప్పటి వరకు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ప్రకృతిలో వస్తున్న పెను మార్పులు, గ్లోబల్ వార్మింగ్పై పోరాటానికి ఒకే ఒక్క ఆయుధం, ప్రకృతి కొరకు తమ పరిసరాలను మొక్కలతో పచ్చగా తీర్చి దిద్దుదామని సూచించారు. ప్రతి ఒక్కరికి గ్రీన్ ఛాలెంజ్ని సందించడం జరిగిందని, దీన్ని సాటి మానవునిగా మన ఆరోగ్య కరమైన భవిష్యత్తుకు బాటులు వేయాలని ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు ప్రతి ఒక్కరిని కోరారు.

## 'ఉజ్వల' విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఉజ్వల సాంస్కృతిక సామాజక సేవా సంస్థ అధ్యక్షురాలు యం.లక్ష్మి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో వివిధ రంగాలకు చెందిన వారికి విశిష్టసేవా పురస్కారాలు ప్రదానం చేసారు. పద్మగోవర్ధన్రెడ్డి, పొన్నం అంజలి, సాయిపావని,సైదాబాద్ ఆనంద్, బడంగపేట్ శివాని,బోరబండ నందు -పురస్కారాలను అందుకున్నారు. తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శశిశ్రీ,దైవజ్ఞశర్మలు అతిథులుగా హాజరయ్యారు. జర్నలిస్టు నూనె సతీశ్యాదవ్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## వినతి



లైబ్రరీ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్రెడ్డిని గ్రంథాలయ ఉద్యోగసంఘాల నేత కొక్కుల దేవేందర్ కలసి వినతిపత్రం సమర్పించారు. పద్మశాలీ నేతలు కూడా ఈ సందర్భంగా సీఎం ను కలిసిన వారిలో ఉన్నారు. **-ముసీరాబాద్,మేజర్న్యూస్**

## బద్దం... నీ పద్ధతి మార్చుకో

- తెలంగాణ ఉద్యమకారులపైనే దాడి చేపిస్తావా
- సోషల్ మీడియాలో నా పైన బూతు పురాణాలు నీకు సమంజసమేనా
- నువ్వు ఒక తెలంగాణ ద్రోహివి
- బద్దం పరశురాము రెడ్డి పై నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్లో శేఖర్ గౌడ్ ఫిర్యాదు... కేసు నమోదు
- విలేకరుల సమావేశంలో బద్దం పరశురాం రెడ్డి పై ఆగ్రహానికి లోనైన శేఖర్ గౌడ్



మల్కాజిగిరి మేజర్ న్యూస్: బద్దం.... నీ పద్ధతి మార్చుకో... సోషల్ మీడియా సాక్షిగా తెలంగాణ ఉద్యమకారుడినైన నాపైన బూతు పురాణాలు వర్ణిస్తావా... అని మల్కాజిగిరి నియోజకవర్గం బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు మదనాల శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం సోషల్ మీడియా సాక్షిగా 137 డివిజన్ గ్రూప్ లో శేఖర్ గౌడ్ ను బూతులతో ఆడియో రికార్డ్ ద్వారా తిట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుడునైన నాపైన ఒక పెద్ద మనిషి అయి ఉండి విచక్షణారహితంగా బూతు పురాణాలు వర్ణించడం ఎంతవరకు సమంజసమని బద్దం పరశురాం రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను రాష్ట్ర సాధన కోసం పోరాటం చేస్తున్న సమయంలో తెలంగాణ ద్రోహులతో బద్దం పరశురాం రెడ్డి రాళ్లతో కొట్టిపించానని తానే స్వయంగా ఆడియో రికార్డులు వివరించడం పట్ల నిజస్వరూపం బయటపడిందని మండిపడ్డారు. తెలంగాణ ద్రోహి పరశురాం రెడ్డి ఇలాంటి విచక్షణ రాహిత్యానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.బద్దం పరశురాం రెడ్డి పైన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. కేసు నమోదు. తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ బద్దం పరుశురాం రెడ్డి పై నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో తమను విచక్షణారహితంగా తిట్టడం వివరిస్తూ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బద్దం పరశురాం రెడ్డి పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శేఖర్ గౌడ్ తెలిపారు.

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలివ్వడం ఖాయం

## ఎన్నికల తర్వాత ప్రక్రియ ప్రారంభిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అర్హులైన జర్నలిస్టుల ందరికీ ఏడాది లోవు ఇండ్లు లేదా ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత దీనిపై పూర్తి సమీక్ష జరిపి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి తమ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ కి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పదేళ్లుగా జర్నలిస్టులు అన్యాయానికి గురయ్యారని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కాని ఇండ్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలను ఏకతాటిపై తీసుకువచ్చి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలో ఎన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రేటర్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్యను అడిగి తెలుసుకున్నారు. పాత సొసైటీలతో పాటు కొన్ని కొత్తగా ఏర్పడిన సొసైటీలు కూడా ఉన్నాయని వివరించారు. తమ సొసైటీ 2008లో ఏర్పడిందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదావు నలభై ఏళ్ళకు పైబడి జర్నలిస్టుగా పని చేస్తున్న దాదావు 1200 మంది ప్రింట్,



ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని మంత్రికి తెలిపారు. జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళస్థలాలే తప్ప ఆ తర్వాత ఏ ప్రభుత్వం ఇవ్వలేదని సొసైటీ ప్రతినిధులు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రూట్ మ్యాప్ తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం నాయకులు నాగిల్లా బాలరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తివు ఇవాళని కోరారు.

## కంకణబద్ధులై బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలువుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృాఎషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ లు పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం మల్కాజ్ గిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి గండి మైసమ్మ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక నియోజికవర్గం బిఆర్ఎస్ నాయకులతో అభ్యర్థి పరిచయ సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువునకు కృాఎషి, అందుకు తగిన విధి విధానాలను, అదే విధంగా భారీ మెజారిటీ అందించి, అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, అది మనమందరి భాధ్యత అని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నియోజికవర్గం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటీరియర్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్ ల డిజైన్ తాత్వికతని అన్వేషించే బియాండ్ బ్లూప్రింట్స్ పాడ్కాస్ట్ సిరీస్ను ఆవిష్కరించిన డ్యూరోప్లై



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ప్లైవుడ్ సంస్థలలో ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన సంస్థ అయిన డ్యూరోప్లై పాడ్కాస్ట్ సిరీస్ బియాండ్ బ్లూప్రింట్స్ అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇంటీరియర్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్ లు తమ ఉన్నతికి, తమ డిజైన్ తాత్వికతకు జీవం పోసే కారకాలకు సంబంధించిన అంశాలను ఇందులో పంచుకుంటారు. డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా ఈ ప్రత్యేకమైన పాడ్కాస్ట్ సిరీస్కి హోస్ట్ గా ఉన్నారు. చాలా మంది భారతీయులు ప్రొఫెషనల్ ఇంటీరియర్ డిజైనర్, ఆర్కిటెక్ట్ డిజైన్ చేసిన ఇళ్లను పొందాలని కోరుకుం టున్నారు. ఈ అంశానికి పెరిగిపోతున్న డిమాండ్ ను ఇది పరిష్కరిస్తుంది. డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ అఖిలేష్ చిట్లాంగియా మాట్లాడుతూ ప్రతి ఒ క్కరూ తమ వ్యక్తిగత శైలి, ప్రాధాన్యతలను ప్రతిబింబించేలా చక్కగా డిజైన్ చేయబడిన ఇంటిని పొందేందుకు అర్హులని మేం విశ్వసిస్తున్నాం. 'బియాండ్ బ్లూప్రింట్స్'తో, ఇంటీరియర్ డిజైన్, ఆర్కిటెక్చర్ ప్రపంచాన్ని మరింత సులభతరం చేయాలని, అందరికీ అర్థమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయాలని మేం భావి స్తున్నాం అని అన్నారు. పెరుగుతున్న సం పద, పెద్ద గృాఎహాల ట్రెండ్తో, ఎక్కువ మంది భారతీయులు ఇప్పుడు ఆర్కిటెక్ట్, ఇంటీరియర్ డిజైనర్ని నిమగ్నం చేయడానికి ఎంతవరకైనా వెళ్లాలనుకుంటున్నారు. వినూత్నత ఆధారిత కస్టమర్ సెంట్రిక్ కంపెనీగా మేం ప్రజలు అవసరంగా భావించే పరిష్కారాలను అందిస్తున్నాం. 'బియాండ్ బ్లూప్రింట్' అనేది ఈ అవసరాన్ని పరిష్కరించడానికి, ఇంటి డిజైన్ను రూపొందించే సృాఎజనాత్మక మనస్సులోని మాటలను పొందడానికి రూపొందించబడింది.

## ఆయుష్ పాలిక్లినిక్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటి

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న ఆయుష్ పాలిక్లినిక్ హాస్పిటల్స్, అల్లోపతి క్లినిక్, హాస్పిటల్స్, తప్పని సరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీఓ, ఏంఎస్ నంబర్ 64, తేదీ 14-06-2024, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ-సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన సర్కులర్ అర్సీ నంబర్, స్పెషల్/సిఈఏ/డిపిఎచ్ అండ్ ఎఫ్ డబ్లూ/2024, తేదీ 28-02-2024 ప్రకారం ఆయుష్ అనగా ఆయుర్వేద,యోగ,యునాని, సిద్ధ,హోమియో క్లినిక్, పోలీక్లినిక్,హాస్పిటల్స్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి) నుండి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని

డా. వెంకటి తెలిపారు. ఆయుర్వేద,యోగ, యునాని,సిద్ధ,హోమియో వైద్యంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను తెలంగాణ ప్రభుత్వ (బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్),పాస్ పోర్ట్ ఆఫీస్ వెనుక, సికింద్రాబాద్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొనడానికి అర్హులు అన్నారు. ఆ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కలిగి వున్నవారు మాత్రమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారం లో పేర్కొన్న అన్ని సర్టిఫికెట్లను జతపరిచి, జిల్లావైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, హైదరాబాద్ జిల్లా,పాట్ని సికింద్రాబాద్ నందు దరఖాస్తులు సమర్పించిన యెడల,10 పని రోజులలో ఆయా సెంటర్స్ లకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను జారీ చేస్తామని, తదుపరి జిల్లా అధికారిక వెబ్సైట్.... అను వెబ్సైటు నందు జారీ చేసిన సర్టిఫికెట్లనుప్రదర్శిస్తామని తెలిపారు. అదే విదంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము,హైదరాబాద్ జిల్లా నోటీసు బోర్డులో ఉంచుతామని,ఆయా క్లినిక్స్ , పోలీక్లినిక్ లు,హాస్పిటల్స్ పై ఏమైనా పిర్యాదులు ఉన్నట్లయితే 45 రోజులలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి తెలియపర్చవలెనని, పిర్యాదులు లేనట్టయితే 45 రోజులలో తనిఖీ బృాఎందాలతో తనికీ చేయించి,నివేదిక అందిన తర్వాత పర్మనెంట్ రిజిస్ట్రేషన్ (5 సంవత్సరాలకు ) సర్టిఫికెట్లు జారీ చేస్తామని డా.వెంకటి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ప్రతి క్లినిక్, పోలీక్లినిక్ ,హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్ అల్లోపతి కానీ ఆయుష్ కానీ తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డా. వెంకటి స్పష్టం చేశారు.

## హైదరాబాద్ జిల్లాలోని ఆయూష్ క్లీనిక్-పాలి క్లీనిక్ ఆసుపత్రులవారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి-డా.జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని ఆయూష్ క్లీనిక్,పాలి క్లీనిక్ ఆసుపత్రులవారు తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ను చేయించుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. జె. వెంకటి బుధవారం జారీ చేసిన ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న ఆయూష్ క్లీనిక్కులు, పాలి క్లీనిక్కులు, ఆసుపత్రులుకూడ ఆల్లోపతి క్లీనిక్కులు,ఆసుపత్రుల మాదిరిగానే తప్పని సరిగ్గా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కార్యాలనుంచి తగిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్. నెం.64,తేది 14-06-20224,తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన సర్క్యాలర్ ఆర్.సి. నెం. ఎస్.పి.ఎల్./సిఈఏ/డిపిహెచ్ అండ్ ఎఫ్.డబ్ల్యు/2024 తేది 28-02-2024 ప్రకారం మేరకు ఆయూష్,అనగా ఆయుర్వేద,యోగా,యునానీ,సిద్ధ,హోమియో క్లీనిక్కులు,పాలీ క్లినిక్కులు,హాస్పిటల్స్,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారినుంచి తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవల్సి ఉంటుందన్నారు. ఆయుర్వేద,యోగా,యునానీ,సిద్ధ హోమియో వైద్యంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికేట్లను తెలంగాణప్రభుత్వ బోర్డు ఆఫ ఇండియన్ మెడిసిన్,పాస్పోర్ట్ ఆఫీస్ వెనుక, సికింద్రాబాద్నందుగల ప్రభుత్వ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే క్లీనికల్ ఏస్టాబ్లిష్మెంట్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన చేసుకోడానికి తగిన అర్హులని ఆయన తెలిపారు. ఆ రిజిస్ట్రేషన సర్టిఫికేట్లు కలిగి ఉన్న వారు మాత్రమే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి రిజిస్ట్రేషన్లకోసం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. దరఖాస్తు ఫారంలో పేర్కొన్న అన్ని సర్టిఫికేట్లను జతపరిచి,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం,ప్యాట్నీ సికింద్రాబాద్, హైదరాబాద్ జిల్లానందు దరఖాస్తులు సమర్పించిన యెడల,10 పని రోజుల్లో ఆయా సెంటర్లకు తాత్కలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్టను జారీ చేస్తామని ఆయన తెలిపారు. తదుపరి జిల్లా అధికారిక వెబ్సైట్లో తాము జారీ చేసిన సర్టిఫికేట్లను ప్రదర్శిస్తామని,అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం,హైదరాబాద్ జిల్లా నోటిసు బోర్డులో ఉంచుతామన్నారు. ఆయా క్లీనిక్స్లు,పాలీ క్లీనిక్కులు, ఆసుపత్రులుపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 45 రోజుల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలియజేయాలని,ఫిర్యాదులు లేనట్లయిత 45 రోజుల్లో తనిఖీ బృందాలతో తనిఖీ చేయించి, నివేదిక అందిన తర్వాత పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ( ఐదు సంవత్సరాలకు ) సర్టిఫికేట్లు జారీ చేస్తామని డా. వెంకటి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి క్లినిక్,పాలీ క్లీనికక్కులు,హాస్పిటల్స్,డయాగ్నోస్టిక్ సెంటర్,ఆల్లోపతి కాని ఆయూష్ కాని తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన చేయించుకోవాలని, లేనిచో క్లీనికల్ ఏస్టాబ్లిష్మెంట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డా. జె. వెంకటీ హెచ్చరించారు.

# పెద్దమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న.... జనగామ ఎమ్మెల్యే

మద్దూర్/మేజర్ న్యూస్ : పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు జనగామ శాసనసభ్యుడు డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి పండుగలో భాగంగా పెద్దమ్మ తల్లి-పెద్దిరాజు కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని అన్ని కులాల వారు గ్రామదేవతల ఆలయాలను నిర్మించి పూజించడం అభినందనీయమని అన్నారు. పెద్దమ్మ తల్లి దీవెనలతో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అంతకుముందు ముదిరాజ్ సంఘం కుల పెద్దలు ఎమ్మెల్యేకు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మద్దూర్ దూల్మిట్ట మండల శాఖల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత



మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్లు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, ఊట్ల రవీందర్ రెడ్డి, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, సుందరగిరి స్రవంతి పరశురాములు, దోమ బాలమణి బాలకృష్ణ, నాయకులు బర్మ రాజ మల్లయ్య, నల్ల బాల్ రెడ్డి ముదిరాజ్ సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



కోహెడ సూర్య మేజర్ న్యూస్:గర్భిణీ లు బిడ్డ ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సీడీపీవో జయ అన్నారు.గురువారం మండలంలోని వింజపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమైన బిడ్డను జన్మించేందుకు చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునన్నారు. అలాగే ఆకుకూరలు, పాలు, పండ్లు, బెల్లం, పల్లీలు తదితర ఆహారాన్ని ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ కవిత, సూపర్‌వైజర్ నాగరాణి, కవిత, కార్యదర్శి శోభ, రాము, ఏఎన్ఎమ్ స్వరూప, జ్యోతి, ఎంఎల్‌హెచ్‌పీ హరీష్‌కుమార్, మంగ, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ లు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎవరు పోషణ లోపంతో ఉండరాదు

## డి డబ్ల్యూ ఓ సావిత్రి

కొండపాక మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల గురించి ఆలోచించి ఏ ఒక్క తల్లి గర్భవతులు పిల్లలు పోషణలోపం లేకుండా చూడవలసిన బాధ్యత ప్రతి అంగన్వాడీ టీచర్ పై ఉందని డి డబ్ల్యు ఓ అధికారి అన్నారు గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల సమావేశం ఏర్పాటు చేశారు  సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల్లో మంచి పోషకాలు అందించాలని ఎంతో కృషి చేస్తున్నాయని వారన్నారు గ్రామాల్లోని తల్లులు గర్భవతులు పిల్లలు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి ఆకుకూరలు ప్రాముఖ్యత పై గర్భవతులకు తల్లులకు అవగాహన కల్పించారు ఏడు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన గర్భవతులకు సామూహిక



సీమంతలు నిర్వహించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపిఓ నరసింహారావు వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మెడికల్ అధికారి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇంద్ర అంగన్వా డీ టీచర్స్ సోషల్ అభియాన్ సిబ్బంది కనకరాజు రాము తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

# వాల్టా చట్టానికి వాతలు పెడుతున్న రియాల్టర్




కొండపాక మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు కోట్ల రూపాయలు పెంచించి హరితహారం లో భాగంగా చెట్లను పెంచితే వాల్టా చట్టానికి వార్తలు పెడుతూ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పార్టీ చెట్లను నరికి వేస్తున్నారు కొమురవెల్లి చౌరస్తా వద్ద రిలేటెడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ లో దాదాపుగా 30 చెట్ల వరకు నరికి వేసిన స్థానిక పంచాయతీ కార్యదర్శి కానీ అటవీ శాఖ సిబ్బంది పట్టించుకునే పాపాన పోతలేరని ప్రజలు వాపోతున్నారు రియాల్టర్ల జేబులు నింపుకోవడానికి వెంచర్కు అడ్డుగా ఉన్న చెట్లు నరికివేసి సన్నగా కనిపించే విధంగా త్వరలో అమ్ముకొని డబ్బులు కాచేసుకునే విధంగా వారు చెట్లను నరికి వేస్తున్నారు ఈ విధంగా వాల్టా చట్టాన్ని అతిక్రమించి వెంచర్ లను వేస్తున్న ఏ ఒక్క అధికారి కూడా చూసి చూడనట్లు వివారి స్తూ మూసుకుంటూ వెళుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు మాత్రం చేపట్టడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంగ్లీష్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి ఫైన్ వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు

# ఎస్ఎస్‌టి, టీంలు ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికల్లో 2024 , ఎన్నికల నియమావళి లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ గురువారం జిల్లా లోని మెదక్ నియోజకవర్గం లోని పాపన్నపేట్ వద్ద ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి టీం పోలీస్ చేక్ పోస్ట్లు ను ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా ఎస్ ఎస్ టి టీమ్ కు పలు సూచనలు సలహాలు అందించారు. పలు రికార్డ్ లు,పరిశీలించారు.ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని అన్నారు.చెక్ పోస్టు ల వద్ద సి సి కెమెరాలు 24 గంటలు పనిచేయాలని ఆదేశింశించారు.ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కనబర్చిలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్‌ని సన్మానించిన వీరశైవ చౌకిమఠం సమాజం సభ్యులు.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి శ్రీ అపర్ణ శివరాజ్ పాటిల్ గారిని వారి స్వగృహమున శాలువా, గజమాల ,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించినట్లు. వీరశైవ సమాజం చౌకీ మఠం అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. సమాజ సభ్యులందరూ కూడా వారిని సన్మానించి మిఠాయిలు తెంపించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీ శైలం, కోశాధికారి పులుమామిడి వీరేశం, ఉల్లిగడ్డల నాగన్న, అంజయ్య, వీరప్ప, గోదపల్లి రవి సార్, ఈశ్వర్, నాగిశెట్టి, ఉల్లి గడ్డల శివకుమార్, మల్లయ్య స్వామి,చందు స్వామి, రాచన్న స్వామి, మహేష్ స్వామి, సంగమేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన పట్లోళ్ల కొండల్ రెడ్డికి అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 2 లక్షల 10వేల ఎల్ఓసిని గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సువాసిని రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, నాయకులు కొల్చారం మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ శ్రీశైలం రామా గౌడ్ ,రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.